విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజి నెం. 5
సోమవారం 27, అక్టోబర్ 2025

వీధివిక్రయదారులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర - పెందుర్తి: ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్(ఏ.ఐ.టీ.యు.సీ అనుబంధం) వేపగుంట జోన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఏఐటీయూసీ వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ పతాకాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అధ్యక్షులు త్రిరునాధ్‌రావు, కార్యదర్శి ఎం.చిరంజీవిరావు, కోశాధికారి పి.ఉమ్మమ్మ, ఆర్గనైజర్ కే.అప్పారావు, కమిటీ సభ్యులు హాజరయ్యారు. జోనల్ సమావేశాలు భవిష్యత్ కార్యాచరణ నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం అక్టోబర్ 31 జెండా ఆవిష్కరణ చేయాలని, ప్రభుత్వ అధికార యంత్రాంగంతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

దూసుకొస్తున్న 'మొంథా' తుఫాన్

కంట్రోల్ రూమ్ నెంబర్లు

తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో జిల్లాలో వర్షాలు, గాలులు ఇతర ఏవైనా ఇబ్బందులు ఎదురైతే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 0891- 2590102నకు గాని, 0891- 2590100 నకు గాని ఫోన్ చేసి తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

- తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు
- ఉత్తరాంధ్ర జిల్లాల్లో మొదలైన వర్షాలు
- నేడు, రేపు విద్యాసంస్థలకు సెలవు
- కలెక్టరేట్, జీవీఎంసీలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- అప్రమత్తమైన అధికార యంత్రాంగం

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: రాష్ట్రానికి 'మొంథా' తుపాను ముప్పు ముంచుకొస్తోంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ దిశగా కదిలి వాయుగుండంగా మారింది. ఉత్తర-వాయవ్య దిశగా ప్రయాణించి 28న ఉదయానికి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉంది. అదే రోజు సాయంత్రానికి కాకినాడ వద్ద తీరాన్ని దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో ప్రభుత్వం అప్రతమత్తం అయింది. అన్ని జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. ఎమర్జెన్సీ సేవల ఉద్యోగుల సెలవులను రద్దు చేసింది. ఆదివారం సాయంత్రం నుంచి ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు ప్రారంభమయ్యాయి. తీర ప్రాంతంలో బలమైన ఈదురు గాలులతో సముద్ర తీర ప్రాంతం అతలాకుతలంగా మారింది. మత్స్యకార గ్రామాల్లో సహాయక చర్యలు మొదలయ్యాయి.

బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం గడిచిన 8 గంటల్లో గంటకు 8కి.మీ వేగంతో వాయుగుండం కదిలిందని, ఇది తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం అవకాశం ఉందని, తర్వాత తుపానుగా బలపడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతానికి పోర్ట్ బ్లెయిర్‌కి 550 కి.మీ, చెన్నైకి 850 కి.మీ, విశాఖపట్నంకి 880 కి.మీ, కాకినాడకి 880 కి.మీ, గోపాల్‌పూర్‌కి 960 కి.మీ. దూరంలో కేంద్రీకృతం అయి ఉంది. ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం రాత్రి తీరం దాటే అవకాశం ఉందని, మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని తెలిపారు. తీరం దాటే సమయంలో గరిష్టంగా గంటకు 90-110 కి.మీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, రేపు, ఎల్లుండి కోస్తాంధ్రలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

నేడు, రేపు విద్యాసంస్థలకు సెలవు

తుఫాను హెచ్చరికల నేపథ్యంలో విశాఖపట్నం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలకు, అంగన్వాడీలకు 27, 28 తేదీలలో సెలవులు ప్రకటిస్తూ జిల్లాకలెక్టర్ హరేందిర ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. తుఫాను ప్రభావంతో విద్యా సంస్థలు ఈ రెండు రోజులపాటు నిర్వహించరాదని, ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలియజేసినట్లు డీఈవో ప్రేమ్ కుమార్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలు కూడా తెరవరాదని కలెక్టర్ స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: మొంథా తుఫాను నేపథ్యంలో 27, 28, 29 తేదీలలో జిల్లాలో భారీ వర్షాలు, పెను గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. ప్రజలు ప్రయాణాలు రద్దు చేసుకోవాలని అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని ఇంటి వద్ద సురక్షితంగా ఉండాలని, గాలులు వీచే సమయంలో చెట్ల కింద హోర్డింగ్‌ల సమీపంలో ప్రజలు నిలబడరాదని కలెక్టర్ సూచించారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ల వద్దని, వేటకు వెళ్లిన వారు తిరిగి ఒడ్డుకు చేరుకోవాలని కోరారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి పంటలు నష్ట పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సముద్రంలో అలల ఉధృతి ఎక్కువగా ఉంటుంది కాబట్టి బీచ్‌లలో స్నానాలకు దిగవద్దని కోరారు.

నేడు పీజీఆర్ఎస్ రద్దు

మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్లో జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మొంథా తుఫాను ముందస్తు చర్యలు చేపట్టే కార్యక్రమంలో భాగంగా అధికారులు పీజీఆర్ఎస్ కార్యక్రమానికి అందుబాటులో ఉండరని, కావున ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలన్నారు. వచ్చేవారం యథావిధిగా వినతుల స్వీకరణ కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ ప్రకటన ద్వారా స్పష్టం చేశారు.

తుఫాన్ నేపథ్యంలో సహాయక బృందాలు సిద్ధం

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం సహయక చర్యల కోసం 8 ఎన్డీఆర్ఎఫ్, 9 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు.

అప్రమత్తమైన ఏపీ ఈపీడీసీఎల్

మొంథా తుఫాను నేపథ్యంలో ఏపీ ఈపీడీసీఎల్ పరిధిలో ఉన్న అన్ని జిల్లాల యంత్రాంగం అప్రమత్తవుతోంది. తుఫానును సమర్థంగా ఎదుర్కొనేందుకు సంసిద్ధమవుతోంది. మొంథా తుఫాను నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టినట్టు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ తెలిపారు. సంస్థ పరిధిలోని 11 జిల్లాలలో డివిజన్ వారీగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఉద్యోగులకు ఎప్పటికప్పుడు టెలీకాన్ఫరెన్స్‌ల ద్వారా సూచనలు చేస్తున్నట్టు తెలిపారు. 27, 28, 29 తేదీల్లో ఉద్యోగుల సెలవులు రద్దు చేసినట్టు తెలిపారు. తెగిపోయిన వైర్లు, స్తంభాల దగ్గర ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. విద్యుత్ సమస్యల కోసం 1912 నంబర్‌కు సమాచారమివ్వాలని సూచించారు.

పెన్షనర్లకు కనీస వేతనం చెల్లించాలి

విశాలాంధ్ర - తగరపువలస: దేశంలోని రాష్ట్రంలోని పెన్షనర్ల పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని, పెన్షనర్లకు 7500 కనీస పెన్షన్ ఇవ్వాలని చిట్టివలస జూట్ మిల్ పెన్షన్ ఆల్ ఏపీ ఆల్ రిటైర్మెంట్ సంఘ అధ్యక్షులు కె.రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం చిట్టివలస జూట్ మిల్లు కళ్యాణ మండపంలో జరిగిన

పెన్షనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేసి న్యాయమైన సమస్యలను గుర్తించాలని ఇప్పుడున్న ధరలకు అనుగుణంగా పెన్షన్‌దారుడు జీవితం గడపడానికి చాలా కష్టపడుతున్నారని అన్నారు. పెన్షనర్ సంఘం ప్రధాన కార్యదర్శి బాబాజీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరిగా ఉన్నాయని ఎంపీలకి కేంద్ర రాష్ట్ర గవర్నమెంట్ అధికారులకి వినతి పత్రాలు ద్వారా తెలియజేసినప్పటికీ చలనం రాలేదన్నారు. పెన్షన్ కనీసం 7500 పెంచకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి వస్తుందని తెలియజేశారు. డిసెంబర్ 9, 10న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిల్ల అప్పారావు, పంపన సూర్యనారాయణ, ముత్యాలు, కర్రీ రాము, బత్తుల నర్సింగ్‌రావు, కనకల పైడి నాయుడు, సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - విశాఖ : జీవీఎంసీ 15వ వార్డు దుర్గానగర్ లో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించిన ఆటో డ్రైవర్ బమ్మిడి రమణ కుటుంబానికి ఎంఎంటీసీ కాలనీలోని శ్రీ షిరిడి సాయి ఆటో స్టాండ్ రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఏఐటీయూసీ ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి పడాల గోవింద్ మాట్లాడుతూ రమణ కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు పిఎఫ్, ఈఎస్ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శిరిడి సాయి ఆటో స్టాండ్ అధ్యక్షులు లంకా గోవింద్, కార్యదర్శి అవునవు శీను, నాయుడు, సూరిబాబు, సతీష్, నాగరాజు, పైడి రాజు తదితరులు పాల్గొన్నారు.

31న రాజ్యాంగ పరిరక్షణ సదస్సు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఈ నెల 31 న దళిత హక్కుల పోరాట సమితి (డి.హెచ్.పి.ఎస్) ఆధ్వర్యం లో రాజ్యాంగం బి దళిత హక్కులు బి బిజెపి విధానాలు అనే అంశం పై విశాఖ నగరంలోని పబ్లిక్ లైబ్రరీ లో ఉదయం 10 గంటలకు రాజ్యాంగ పరిరక్షణ సదస్సును నిర్వహిస్తున్నామని డి.హెచ్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడాల రాంబాబు తెలిపారు. అరిలోవలో ఆదివారం సదస్సు కు సంబంధించిన కర పత్రాలను డి.హెచ్.పి.ఎస్ నేతలు ఆవిష్కరించారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఏ.ఐ.డి.ఆర్.ఎం జాతీయ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.నిర్మల్ హాజరవుతున్నారని, వక్తలుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి, సిపిఎం జాతీయ నాయకులు

కె.లోకనాథం, డి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కె.సుబ్బారావు , జె.వి.ప్రభాకర్ హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమం లో డి.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.రాజులు, ఉపాధ్యక్షులు పెద పూడి దుర్గా రావు , కె.విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి జి.ఆనంద్ పాల్గొన్నారు.

కేవీలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉపాధ్యాయ పోస్టులు

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి మల్కాపురం కేంద్రీయ విద్యాలయ నం. 1, 2 నౌసేనాబాగ్ విశాఖపట్నంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నట్టు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈనెల 30వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు చెప్పారు. రోజువారీ ప్రాతిపదికన పూర్తిగా పార్ట్-టైమ్/కాంట్రాక్టు ప్రాతిపదికన ప్యానెల్ తయారీకి ఉపాధ్యాయులు కావాలన్నారు. వృత్తి బోధకుడు - బి ఈ/ బీటెక్(ఈసీఈ) కనీసం 1 సంవత్సరం అనుభవం, టీజీటీ (ఇంగ్లీష్), టీజీటీ(గణితం)- కెవిఎస్ నిబంధనల ప్రకారం అర్హతలు గలవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు నింపిన రిజిస్ట్రేషన్ ఫారమ్, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో, అవసరమైన అన్ని పత్రాల ఫోటోకాపీలను ఒరిజినల్‌తోపాటు కేంద్రీయ విద్యాలయం నం.2 నౌసేనాబాగ్‌కు రావాలన్నారు.

అనంతపద్మనాభ స్వామిని దర్శించుకున్న పంచకర్ల సందీప్

విశాలాంధ్ర - పద్మనాభం: పురాతన పుణ్యక్షేత్రమైన శ్రీ అనంతపద్మనాభ స్వామిని ఆదివారం ఉదయం ఏపీ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ సందీప్ దర్శించుకున్నారు. ఆయన జన్మదినం పురస్కరించుకొని దర్శించుకుని పూజలు అర్చనలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఏఎంసి చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు, డైరెక్టర్ రమణ, ఎస్ శ్రీనుబాబు, వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, పద్మనాభం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మి ఎర్రి నాయుడు, జనసేన మండల ఉపాధ్యక్షుడు పిన్నింటి సారథి, జనసేన ప్రోగ్రాం జిల్లా కమిటీ మెంబర్ విబి నాయుడు, భీమిలి టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కె సుమంత్ నాయుడు, అప్పలరాజు, సురేష్, బుగత రాము, సంతోష్, ఆర్.శంకర్, జనసేన నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సెలవులలో వెలిసిన
భారీ కమర్షియల్ షెడ్

చర్యలు తీసుకోవడంలో జీవీఎంసీ జోన్-2 టౌన్ ప్లానింగ్ మీనమేషాలు

విశాలాంధ్ర - కొమ్మాది: నిర్మాణ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ ప్రాంతంలో టౌన్ ప్లానింగ్ అధికారులకు నిత్యం కాసులపంటే కురిపిస్తున్నాయి. జీవీఎంసీ ఆదాయానికి గండి కొడుతూ మరీ అనధికార నిర్మాణాలు ప్రోత్సహిస్తున్నారు. మధురవాడ జీవీఎంసీ జోన్-2 పరిధి బక్కన్నపాలెం దరి సచివాలయం 41 అతి చేరువలో భారీ కమర్షియల్ షెడ్ నిర్మాణం జరుగుతుంది. సచివాలయ సెక్రటరీ మదీనా అండదండలతో సుమారు 300గజాల స్థలంలో ఎటువంటి విఎల్‌టి, జీవీఎంసీ నుండి ప్లానింగ్ అనుమతులు తీసుకోకుండా నిర్మాణదారులకు మద్దతు పలకడం విశేషం. టౌన్ ప్లానింగ్ ఏసిపి శాస్త్రి అండదండలతో ప్లానింగ్ సెక్రటరీలు రెచ్చిపోతున్నారని ఈ జోన్‌లో పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరైనా ప్రశ్నిస్తే అప్పుడు ప్లాన్ పెట్టిస్తాం... పన్ను కట్టిస్తామంటూ చెప్పడం విశేషం. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మధురవాడ జోన్ టౌన్ ప్లానింగ్ ప్లానింగ్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఈ ప్రాంతంలో అనధికార నిర్మాణాలు పుట్టగొడుగుల్లా దర్శనమిస్తాయని అనేకమంది అభిప్రాయపడుతున్నారు. అనధికారికంగా నిర్మాణపు పనులు జరుగుతున్న స్థానిక సచివాలయం, జోనల్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇంత జరుగుతున్నా ఈ అక్రమ షెడ్‌పై విచారించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. జోన్-2 అధికారులు, సచివాలయం సెక్రటరీ మదీనా ఈ కమర్షియల్ షెడ్‌కు దాని నిర్మాణానికి పరోక్షంగా మద్దతు ఇస్తున్నారంటూ స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికే జీవీఎంసీ జోన్-2 పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు సర్వసాధారణమైపోయింది. వీటి మీద చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అందినంత దండుకోవడమే వీరి విధి నిర్వహణగా మారింది. స్థానిక సచివాలయం సిబ్బంది కూడా అదే దారిలో ఉన్నారు. ప్రస్తుతం అనధికారికంగా వెలసిన ఈ షెడ్‌ను తక్షణం తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. లేదంటే స్పందనలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

విశేషంగా ఆకట్టుకున్న మట్టి మనిషి నాటకం

విశాలాంధ్ర - విశాఖ : విశాఖలోని కళాభారతి ఆడిటోరియంలో మట్టి మనిషి నాటకం ప్రదర్శన విజయవంతంగా జరిగింది. వాసిరెడ్డి సీతాదేవి రచించిన మట్టి మనిషి నవలను అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ నాటకంగా రూపొందించారు. అభ్యుదయ రచయితల సంఘం, మార్క్సిస్టు అధ్యయన కేంద్రం సంయుక్తంగా ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశాయి. నాటకం 3.30 గంటల నిర్విరామం కథనం, నిర్విరామం నాటక గమనం, ప్రేక్షకులను కట్టిపడేసింది. నాటకంలో ఎక్కువ బరువును సాంబయ్య పాత్రధారి మోస్తే, కనకయ్య పాత్రధారి సంభాషణలును సులభంగా, సహజంగా చెప్పడంలో ముందుకు దూసుకు పోయారు. వరూధిని పాత్రధారి, ప్రేక్షకుల నుండి కరతాళ ధ్వనులను అందుకోవడమే కాకుండా, తను చనిపోయే సీనులో తారాస్థాయికి చేరి, ప్రేక్షక హృదయాలను కదిలించివేసారు. వెంకటపతి పాత్రధారి నటన పాత్రానుకూలంగా ఉంది. రామనాథ్ పాత్రధారి క్లాస్‌గా నటించారు. బుచ్చమ్మ పాత్రధారిణిలో పరిపక్వత గోచరిస్తుంది. బాలనటుడు రవి.. సాంబయ్యకు సపోర్టింగ్ గా నటన చూపించాడు. అదనంగా ఉన్న స్త్రీ నటులందరూ సందర్భానుసారంగా ప్రతి సీనులోను కథా గమనానికి సహకరించడంలో ఎక్కడా లోపం లేకపోవడం వల్ల నాటకానికి నిండుదనం వచ్చింది. పెళ్లి, పురుడు, చావు, పంట నూర్పు లాంటి జీవన ఘట్టాలను సహజసిద్ధంగా చూపించి, పల్లెటూరి వాతావరణాన్ని గుర్తుకు తెచ్చారు. సూత్రధారులుగా నటించిన స్త్రీ, పురుష పాత్రధారులు ఇద్దరు చాలా అందంగా కనిపించారు. ఒకరి చేతిలో నాగలి, మరొకరి చేతిలో వరి కంకి పట్టుకోవడం ఆ రెండు పాత్రలకు మరింత వన్నె తెచ్చిపెట్టాయి. ఈ రెండు పాత్రలకు, సుద్దాల అశోక్ తేజ, చింతపల్లి అనంత్ అందించిన పాటల సాహిత్యం నాటకం గమనానికి చాలా మేలు చేసింది." నిప్పు పుట్టించడం కష్టం గాని, అప్పు పుట్టించడం సులభమే" లాంటి సంభాషణలు బాగా ఆకర్షించాయి. సాంబయ్య ప్రవేశంతో నాటకం మొదలవుతుంది. పోలీసులు అరెస్టు చేసిన రవి " వస్తానా వస్తాతెస్తానా తెస్తా నీకోసం తుపాకీ తెస్తా" అనే డైలాగ్‌తో నాటకం ముగుస్తుంది. మట్టి (భూమి) ని నమ్ముకున్న వారికి , మట్టి (భూమి) ని అమ్ముకున్న వారికి మధ్య ఘర్షణ ప్రతి ఘట్టంలోనూ కనిపిస్తుంది. వాసిరెడ్డి సీతాదేవి రచనా ప్రతిభ వల్లూరి శివప్రసాద్ నాటకీయత, ఎం.ఎస్.బాషా దర్శకత్వ నిపుణత, అనుభవశాలులైన నటులు, అంకిత భావం కలిగిన సాంకేతిక వర్గం ఈ నాటక ప్రదర్శన సక్సెస్‌కు కారణమైయ్యారు. మాజీమంత్రి దాడివీరభద్రరావు, పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, లీడర్ సంపాదకులు వి.వి.రమణ మూర్తిలు నటీనటులను దర్శకుడిని సన్మానించారు. నగరంలోని ప్రముఖులు రిటైర్డ్ డిఐజి అత్తిలి సుధాకర్, నూరవనేని విజయకుమార్ ఎన్ కె మిశ్రో తదితర ప్రముఖులు.. రచయిత వల్లూరిని, దర్శకుడు భాషాని ప్రశంసించారు.

నిత్యాన్న ప్రసాద పథకానికి రూ.2 లక్షలు విరాళం

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారిని చీపురుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు దంపతులు దర్శించ ుకున్నారు. ఆలయ సహాయ కార్యనిర్వహ ణాధికారి తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకులు త్రిమూర్తులు పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. తొలుత వీరు కప్ప స్తంభం ఆలింగనం చేసుకొని స్వామివారికి తమ గోత్ర నామాలతో సంకల్పం చెప్పించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. ఏ. ఈ. ఓ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. పిదప ఎమ్మెల్యే దంపతులు స్వామివారి నిత్యాన్న ప్రసాద పథకానికి 2,00,032/- విరాళం అందజేశారు. తమ మనవడు నిఖిలాన్స్ సాయి కళా చంద్ర నాయుడు, జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి నిత్య అన్నప్రసాదం నిధికి 2,00,032/- (రెండు లక్షల ముప్పై రెండు రూపాయలు) భారీ విరాళాన్ని అందించారు. దేవస్థానం డొనేషన్ కౌంటర్ వద్ద నగదు చెల్లించి అన్న ప్రసాద పథకం బాండ్ అందజేశారు.

చెత్త కుప్పలు...తప్పని తిప్పలు

37వ వార్డులో అధ్వాన్నంగా పారిశుధ్యం

విశాలాంధ్ర - వన్ టౌన్: నగరంలోని 37వ వార్డు పరిధిలో నెలకొన్న చెత్త, డ్రైనేజీ సమస్యలు స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తు న్నాయి. అధికారులు, జీవీఎంసీ అధికారులు పట్టించుకోక పోవడం పట్ల వార్డు ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులను పంపించి వెంటనే చెత్తను తొలగించాలని కోరుతున్నారు. అనేక వార్డులో ఇదే పరిస్థితి నెలకొంది. వన్‌టౌన్ పరిధిలో ఉన్న అనేక వీధుల్లో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ప్రతిరోజు పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టకపోవడంతో అనేక వీధుల్లో అంటు వ్యాధులు ప్రబలుతున్నాయి. చెత్త కుండీలు అధిక సంఖ్యలో నిండిపోయినా శానిటరీ సిబ్బంది పట్టించుకోకపోవడంపై స్థానిక వీధుల్లో ఉన్న ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ కమిషనర్ క్షేత్రస్థాయి పర్యటన అధిక సంఖ్యలో వన్ టౌన్ ప్రాంతంలో నిర్వహిస్తే తెలుస్తుందని ప్రజలు అంటున్నారు.

నడిరోడ్డుపై చెత్తకుండీ, ట్రాఫిక్ జామ్...

వార్డులోని రద్దీ ప్రాంతమైన రెల్లి వీధిలోని అంబేద్కర్ బొమ్మ జంక్షన్, చేపల మార్కెట్ పక్కన నడిరోడ్డుపై చెత్తకుండీని ఏర్పాటు చేయడంతో సమస్యలు మొదలయ్యాయి. చెత్తకుండీ రోడ్డు మధ్యలో ఉండటంతో ప్రజలు చెత్తను కుండీలో వేయడానికి బదులుగా రోడ్డుపైనే పడేస్తున్నారు. ఇది రద్దీగా ఉండే ప్రాంతం కావడం, ఇక్కడ ఆటో స్టాండ్ కూడా ఉండటంతో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. దీంతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెత్త గుట్టలుగా ఉండడంతో దుర్వాసన భరించలేక పోతున్నామని స్థానికులు వాపోతున్నారు. రెల్లి వీధి నుంచి కలెక్టర్ ఆఫీస్ వైపు వెళ్లే రోడ్డులో, రామాలయం పక్కన నడిరోడ్డుపై చెత్త కుప్పలు కుప్పలుగా పేరుకుపోయాయి. ఈ పేరుకు పోయిన చెత్తను మున్సిపల్ సిబ్బంది సకాలంలో తొలగించకపోవడంతో దుర్వాసనతో పరిసర ప్రాంతాలు కంపుకొడుతున్నాయి.

లీకవుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ...

మరోవైపు పంజాబ్ జంక్షన్ నుంచి శ్రీ కనకమహాలక్ష్మీ టెంపుల్ వైపు వెళ్లే రోడ్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లీకై, మురికినీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. ఈ డ్రైనేజీ నీటి నుంచి వస్తున్న తీవ్రమైన దుర్వాసనను భరించలేక స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. చెత్త గుట్టలు, డ్రైనేజీ లీకేజీల వల్ల వచ్చే దుర్వాసన, దాని నుంచి ఇన్ఫెక్షన్లు వస్తాయేమోనని, రోగాలు ప్రబలుతాయని ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. వార్డు ప్రజలు ఈ సమస్యలను మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఫలితం లేదని, అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. తక్షణమే స్పందించి, నడిరోడ్డుపై ఉన్న చెత్తకుండీని తొలగించి, చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు, లీకవుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని 37వ వార్డు ప్రజలు మున్సిపల్ కార్పొరేషన్‌ను డిమాండ్ చేస్తున్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర - కొమ్మాది: పీఎం పాలెం వీఎస్ సిఐ జి.బాలకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం జరిపిన దాడులలో కొమ్మాది శివారులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు ఎదురైన వ్యక్తుల్ని, రెండు కేజీలు గంజాయిని స్వాధీనపరుచుకున్నారు. నర్సీపట్నంలోని కొత్తకోట అర్జాపురానికి చెందిన రాజాన శ్రావణ్ కుమార్ శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో డిప్లమా పూర్తి చేసి తదుపరి ఖాళీగా ఉంటూ ఏజెన్సీ ప్రాంతాల నుండి కొద్దికొద్దిగా గంజాయి తెచ్చి రెండో వ్యక్తి (జువెనైల్) రూమ్‌లో ఉంటూ ఇద్దరూ కలిసి గంజాయిని విక్రయిస్తున్నారనే సమాచారంతో ఆదివారం పోలీసులు దాడి చేశారు. వారిని అదుపులో తీసుకొని విచారించిన పీఎం పాలెం పి.ఎస్ ఎస్.ఐ. డి.రాము అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

బి.వి.రామారావు సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగు రాష్ట్రాలలో పారిశ్రామిక విప్లవానికి పునాదులు వేసిన వారిలో ఒకరైన బలుసు వెంకట రామారావుకు పలువురు ఘన నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలోనే ఆయన సంవత్సరికం కార్యక్రమాన్ని పాత వెంకోజీపాలెం యూనియన్ బ్యాంక్ ఎదురుగా ఉన్న ఎం.వి.వి.ప్రెసిడెన్సీ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించారు. బి.వి.రామారావు కుమారుడు బి.వి.రామ్ నేతృత్వంలో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బంధుమిత్రులు, ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు. అంతకుముందు బి.వి.రామారావు చిత్రపటానికి ఆయన సతీమణి బలుసు సతీ సావిత్రి, కుమారుడు బలుసు వెంకట రామ్, కోడలు రాధిక, మనవరాలు ధన్వి, నివాళులు అర్పించారు.

పౌర సంక్షేమ సంఘం
నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర - పియం పాలెం: జీవీఎంసీ జోన్ 2 మధురవాడలో ఆదివారం జరిగిన పౌర సంక్షేమ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశంలో సంఘం కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులు యల్ యస్ నాయుడు, సంఘం సలహాదారులు డా యస్.రమేష్ అధ్వర్యంలో జరిగిన ఈ

కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులుగా యల్ యస్ నాయుడు, అధ్యక్షులు గా నాగోతి సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షులు గా బెల్లపు పాపారావు, బయపల్లి సతీష్ కుమార్, కార్యదర్శి గా శ్రీపాద వెంకట రమణ, సంయుక్త కార్యదర్శి గా పోలిశెట్టి నాగేశ్వరరావు, మామిడి సతీష్ కుమార్, కోశాధికారి గా జగన్మోహన్ చౌదరి, ఆర్గనైజింగ్ కార్యదర్శి గా తోట ఆషా స్వరూప్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు గా యామల శంకర్రావు, యస్ కె కరీం మామిడి వరలక్ష్మీ, ఆశాజ్యోతి ,దువ్వి కావ్య, రెడ్డి వై నాగరాజు, డా బి యస్ రావు, న్యాయ సలహాదారు గా బయపల్లి రమేష్ కుమార్, సలహాదారుడు గా డా యస్ రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైంది.

కార్తీకమాసం తొలి సోమవారానికి
సిద్ధమైన శివాలయాలు

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలంలోని ఉన్నటువంటి ప్రముఖ శైవ క్షేత్రాలు అన్ని కార్తీకమాసం శోభతో విరజిల్లుతున్నాయి. తొలి సోమవారానికి ప్రతి శైవ క్షేత్రంలలో అన్ని ఏర్పాట్లు చేసి భక్తులకి సౌకర్యాలు అన్ని ఏర్పాటు చేయడం జరిగినది. పద్మనాభం, తుని వలస, కురపల్లి, బోని, అనంతవరం తదితర గ్రామాల్లో పురాతన శివాలయాలు కార్తీక మాసం శోభతో ఎంతో అందంగా అలంకరించడం జరిగినది. ఏడాది కిందికి ఏడాది కంటే భక్తులు తాకిడి ఎక్కువగా ఉంటుందని కురపల్లి శ్రీ రామచంద్ర రామలింగేశ్వర ఆలయంలో పూజారులు, స్థానిక గ్రామ ప్రజలు అంటున్నారు. ఆలయానికి చిన్న చిన్న మరమత్తులు చేయించి అందంగా పెయింటింగులు వేయించి దాతలు సహాయ సహకారాలతో సుందరంగా ముస్తాబు చేయడం జరిగినది. ఈ ఆలయం దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నప్పటికీ దేవాదాయ శాఖ వారు ఈ ఆలయాన్ని పట్టించుకోకపోవడం విషాదకరం. ఇక్కడ ఒక ఆలయం ఉందని అధికారులు ఏరోజు గుర్తించిన పాపాన పోలేదు. సుమారు 45 ఎకరాల దేవాదాయ శాఖ భూమి ఈ ఆలయ పరిధిలో ఉన్నప్పటికీ ఆలయ ఈవో గాని ఆలయ అధికారులు గానీ వాటిపై ఎటువంటి శిస్తు ఇప్పటివరకు వసూలు చేయకపోగా ఆ భూములు ఎక్కడ ఉన్నాయో తెలియదని ఆశ్చర్యకరమైన సమాధానం చెబుతున్నారు. ఇప్పటికైనా దేవాదాయశాఖ వారు కళ్ళు తెరిచి ఆలయ అభివృద్ధికి సహకరిస్తారని స్థానిక గ్రామస్తులు విన్నవించుకుంటున్నారు.

క్రికెట్ స్టేడియంలో కెమెరా దొంగతనం కేసులో
ఓ యువకుడు అరెస్ట్

విశాలాంధ్ర - పీఎం పాలెం: పిఎం పాలెం క్రికెట్ స్టేడియంలో ఆగష్టు లో జరిగిన ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ జరిగే సమయంలో సోని కెమెరా దొంగతనం కేసులో నిందితుడు మహ్మమద్ ముస్తాక్ హుస్సేన్ ను పీఎం పాలెం పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం మధ్యాహ్నం పీఎం పాలెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసిపి అన్నపు నరసింహమూర్తి వివరాలను తెలియజేశారు. పిఎం పాలెం ఎసిఎ - విడిసిఎ క్రికెట్ స్టేడియం లో ఆగష్టు 23 అంధ్ర ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ కవర్ చేస్తున్న కోమరెడ్డి ఫణి చేతన్ తన మ్యాచ్ కవర్ చెస్తున్నప్పుడు సోని 7 ఐ ఐ కెమెరా,24-70 లెన్స్ దిని విలువ సుమారు 3 లక్షల రూపాయల విలువ గల కెమెరా పోయిందని పిఎం పాలెం క్రైం స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో క్రైం పోలిసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి అక్కడ ఉన్న సిసి కెమెరాల ద్వారా కొంత మందిని గుర్తించి , వారిని గాండీవం యాప్ ద్వారా సెర్చ్ చేసి నిందితుడిని క్రైం పోలిసులు గుర్తించారు. నిందితుడు హుసైన్ భోగపురం లో ఓ కాంట్రాక్టు పని చేస్తున్నాడని, అక్కడికి వెళ్ళగా అక్కడ నుండి తన సొంత గ్రామం రాయచూరు కర్ణాటక వెళ్ళిపోయాడు. గాండీవం యాప్ ద్వారా నిందితుడు మొబైల్ ట్రాక్ చేసి ఆదివారం స్టేడియం దగ్గర కి మ్యాచ్ చూడాటానికి వచ్చాడు. యాప్ ద్వారా నిందితుడు ని క్రైం పోలిసులు అదుపులోకి తీసుకోని కెమెరా ని స్వాధీనం చేసుకున్నామని జోన్ 1 ఎసిపి అన్నెపు నరసింహా మూర్తి తెలిపారు. ఈ గాండీవం యాప్ ను ప్రతి రోజు పోలిసు కమీషనర్ పర్యవేక్షిస్తారని, ఈ కేసులో టెక్నలజీ ద్వారా ఫెస్ యాప్,గాండీవం యాప్ ద్వారా నిందితుడుని పట్టుకోవటం లో పిఎం పాలెం క్రైం పోలిసులను నగర పోలిసు కమీషనర్ అభినందించారని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సీఐ బాలకృష్ణ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

బహిరంగ మద్యపానం, గంజాయిపై ఉక్కుపాదం
పీ.ఎం.పాలెం సీఐ జి.బాలకృష్ణ

విశాలాంధ్ర - కొమ్మాది: పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం షాపులు,సిండికేట్ దారులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని పీ.ఎం.పాలెం సీఐ జి.బాలకృష్ణ హెచ్చరించారు. పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ జి. బాలకృష్ణ స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం,యువత గంజాయి వినియోగంపై పూర్తిస్థాయిలో ఉక్కుపాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. గ్రామాలు, కాలనీలలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే, సంబంధిత నిర్వాహకులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ బాలకృష్ణ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బెల్ట్ షాపుల నిర్వహణను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సీఐ జి. బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు.

బీచ్‌లో వ్యర్థాలు, మురుగునీరు కలవకుండా పటిష్ట చర్యలు

- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ నగర సముద్ర తీరంలో పలు కాలువల ద్వారా వ్యర్థాలు, మురుగునీరు కలవకుండా శాశ్వత పరిష్కారానికి జీవీఎంసీ పటిష్ట చర్యలు చేపడుతుందని, ఆ దిశగా అనుభవజ్ఞులైన ఆంధ్ర యూనివర్సిటీ ఆచార్యులతో బీచ్ ప్రాంతంలో పర్యటించి పరిశీలనలు జరిపామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన జీవీఎంసీ అధికారులతో, ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ లో అనుభవజ్ఞులైన విశ్రాంత ప్రొఫెసర్ ఎస్. రామకృష్ణారావు, ఆంధ్ర యూనివర్సిటీ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ ఎస్. బాలా ప్రసాద్ లతో కలిసి బీచ్‌లో కలుస్తున్న పలు కాలువలను ఆదివారం పరిశీలించారు. ఈ పరిశీలనలో ముందుగా ఆల్ ఇండియా రేడియో సమీపంలో జగన్నాథ స్వామి దేవాలయం వద్ద ఉన్న వంతెన కింద కాలువను పరిశీలించిన అనంతరం బీచ్ రోడ్‌లో వై ఎం సి ఎ వద్ద, బీచ్ వైపు ఉన్న కాలువ ప్రాంతాన్ని పరిశీలించి మురుగునీరు బీచ్‌లో కలవకుండా చేపట్టవలసిన చర్యలపై ప్రొఫెసర్లతో కమిషనర్ చర్చించారు. ముందుగా వై.ఎం.సి.ఏ బీచ్ మురుగు నీరు చేరిన ప్రాంతంలో ఒక పైలెట్ ప్రాజెక్టుగా కన్స్ట్రక్టడ్ వెట్ ల్యాండ్ ఏర్పాటు చేసినట్లయితే సమస్యకు కొంత పరిష్కారం ఏర్పడుతుందని, అందువలన కలిగే ప్రయోజనం దృష్ట్యా బీచ్ లో కలుస్తున్న మిగిలిన కాలువల వద్ద కూడా వాటిని ఏర్పాటు చేసుకోవాలని ప్రొఫెసర్లు పలు సలహాలను అందించి కమిషనర్‌కు సూచించగా ..., దానివలన కలిగే ప్రయోజనాలపై కమిషనర్ ప్రొఫెసర్లతో సుదీర్ఘ చర్చ జరిపి అందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కార్యనిర్వాహక ఇంజనీరు ఏడుకొండలకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్లు శాంతిరాజు మురళీకృష్ణ సహాయక వైద్యాధికారులు బి.ప్రసాదరావు, కృష్ణంరాజు, ఉప కార్య నిర్వాహక ఇంజనీర్లు,శానిటరీ ఇన్స్పెక్టర్ గోవిందరావు, వార్డ్ శానిటరీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ప్రతి విద్యుత్ దీపం వెలిగేలా కార్యాచరణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగరంలో ప్రతి విద్యుత్తు దీపం వెలిగేలా కార్యాచరణ చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి ఆయన నగరంలోని బీచ్ రోడ్డు ప్రాంతంలో కోస్టల్ బ్యాటరీ నుండి తొట్లకొండ వరకు రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ దీపాలను జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి వి వి సత్యనారాయణ రాజు, పర్యవేక్షక ఇంజనీరు సంపత్ కుమార్ లతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా కోస్టల్ బ్యాటరీ నుండి తొట్లకొండ వరకు వెళ్లే బీచ్ రోడ్ లోని వెలగని పలు వీధి దీపాలను గుర్తించి , వాటి నిర్వహణపై సంబంధిత ఎలక్ట్రికల్ విభాగం ఇంజనీరింగ్ అధికారులను ఆరా తీశారు. తక్షణమే వెలగని విద్యుత్తు దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆదేశించారు. నగరంలో వీధి దీపాల సరిగా వెలగడం లేదని అధికంగా ఫిర్యాదులు వస్తున్నందున వాటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి వీధి దీపం వెలిగేలా చర్యలు చేపట్టాలన్నారు . నగరంలో ప్రధాన కూడళ్ళు, హైవేలు, ప్రధాన రహదారులు, బీచ్ రోడ్, కాలనీలలో తదితర అన్ని ప్రాంతాలలో నిత్యం వీధి దీపాలను పరిశీలన జరపాలని, వాటి సమగ్ర నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని వాకీ టాకీలో ఎలక్ట్రికల్ విభాగం సహాయక ఇంజనీర్లను ఆదేశించారు. వీధిదీపాల నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని, అలాగే ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు అందరాదన్నారు. ఈ పరిశీలనలో జోనల్ కమిషనర్ శివప్రసాద్ ,పలువురు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, వార్డు సచివాలయం ఎమినిటీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర -పెందుర్తి: మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జీవిఎంసీ 97వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెంటి మహేష్ ఆధ్వర్యంలో చినముషిడివాడ కూడలిలో కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర వైసీపీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని, నియోజకవర్గంలో త్వరలో చేయపట్టబోయే ప్రజా ఉద్యమం ర్యాలీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్య సేవలు, పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్యను దూరం చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడం దారుణమని మండిపడ్డారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ఈసీ సభ్యులు శర్గడం చిన్న అప్పలనాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు, పరవాడ జడ్పీటీసీ పైలా సన్యాసి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడిగుడ్ల దేవి సాంబ, సీనియర్ నాయకులు గండి రవికుమార్, పరవాడ వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వర రావు, వార్డు అధ్యక్షులు తమర్ల నర్సింగ్ (94), అప్పికొండ మహాలక్ష్మి నాయుడు (79), మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి శ్రీను (పెందుర్తి), కోన రామారావు(పరవాడ),జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు బొడ్డపల్లి హేమంత్, మాజీ ట్రస్ట్ సభ్యులు సురిశెట్టి సూరిబాబు, గొల్లవిల్లి శ్రీనివాస్, బోరయ్య, ఎడ్ల నాయుడు ,ఐడి బాబు, మొపాడ చందు, మల్లువలస సన్నీ, డి ఎన్ మూర్తి, ముక్క పైడిరాజు, నరవ హేమంత్, దయానంద్, వాడపల్లి మహేష్, రాంబాబు, రాపర్తి గణేష్, పట్నాయక్, చంద్ర శేఖర్,బాబ్జీ,మంద గౌరి లక్ష్మీ,విజయలక్ష్మి,రజినీ, భాను తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన మత్స్యకారుడు క్షేమం...
నాలుగు రోజుల తర్వాత కాకినాడ జిల్లాలో ఒడ్డుకు చేర్చిన మత్స్యకారులు

విశాలాంధ్ర - వన్‌టౌన్: నగరంలోని పెదజాలరిపేట గ్రామానికి చెందిన మత్స్యకారుడు రామోలు ఎల్లాజీ ఈనెల 22న చేపల వేట కోసం సముద్రంలోకి వెళ్ళి గల్లంతయ్యారు. సముద్రంలో అలలు ఉధృతంగా ఉండటం వలన ఆయన ప్రయాణిస్తున్న తెప్ప (దోనె/పడవ) తిరగబడింది. తెప్ప తిరగబడినప్పటికీ, తెప్పకు కట్టి ఉన్న తాడు పట్టుకుని నాలుగు రోజులుగా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని సముద్రంలోనే ఉండిపోయారు. నాలుగు రోజుల తర్వాత ఆదివారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో కాకినాడ జిల్లా, తొండంగి మండలం, హుకుంపేట (ఉప్పాడ సమీపంలో) చెందిన మత్స్యకారులు సముద్రంలో తేలుతున్న తెప్పను, దానిపై ఉన్న ఎల్లాజీని గమనించారు. వారు వెంటనే స్పందించి ఎల్లాజీని ఒడ్డుకు తీసుకువచ్చి ఆయనకు ఆశ్రయం కల్పించారు. నాలుగు రోజులుగా ఎల్లాజీ ఆచూకీ తెలియకపోవడంతో, పెదజాలరిపేటలో ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరై, అన్నపానీయాలు మానేసి ఆందోళన చెందుతున్నారు. ఆదివారం ఎల్లాజీ క్షేమంగా ఉన్నారని తెలియడంతో వారు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. పెదజాలరిపేట గ్రామానికి చెందిన తెడ్డు రాజు ప్రస్తుతం ఉప్పాడకు బయలుదేరి వెళ్ళారు. ఎల్లాజీని గ్రామానికి తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

సీనియర్ సిటిజన్లకు శంకర్ ఫౌండేషన్
కంటి ఆసుపత్రి ఉచిత సేవలు

విశాలాంధ్ర - పెందుర్తి: శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, మధురవాడ శాఖ, నవంబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు సీనియర్ సిటిజన్లకు ఉచిత సంప్రదింపు సేవలను అందిస్తోందని ఆ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ (పి.ఆర్.) కె బంగర్రాజు తెలియజేశారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం మధురవాడలోని జతారా వాకర్స్ పార్క్‌లో మేనేజర్ చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు. వారు వివిధ కంటి సంబంధిత వ్యాధులకు ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఉచిత సంప్రదింపులతోపాటు, ఆసుపత్రి ఫార్మసీ కొనుగోళ్లు, కళ్ళద్దాలు, కంటిశుక్లం శస్త్రచికిత్సలపై 10% తగ్గింపును అందిస్తోందని శంకర్ ఫౌండేషన్ అందించే ఈ ప్రయోజనకరమైన సేవలను రోగులు ఉపయోగించుకోవాలని బంగార్రాజు కోరారు.

47వ వార్డులో కోటి సంతకాలు సేకరణ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డు కప్పరాడ, బాపూజీ నగర్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం 47వ వార్డు అధ్యక్షులు కె.సుకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొని విద్యార్థులు, మేధావులు, ప్రజలు వద్ద నుండి సంతకాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వాలంటరీ విభాగం జోనల్ ప్రెసిడెంట్ యం.సునీల్ కుమార్, రమేష్, రాఘవులు, సురేష్, అనిల్, కృపా, లక్ష్మణ్, భరత్, 47వ వార్డు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర - తగరపువలస: 33/11కేవీ చిట్టివలస సబ్ స్టేషన్ నందు 11కేవీ చిట్టివలస, 11కేవీ తగరపువలస, 11కేవీ సంగివలస ఫీడర్స్‌పై మొంథా తుఫాన్ ముందస్తు చర్యలకై మెయింటెనెన్స్ కొరకు సోమవారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్ -3 సింహచలం నాయుడు తెలిపారు. సంతపేట, కొత్తపేట, చిట్టివలస, సప్తగిరి లేఔట్, పెరికివీది, శ్రీనగర్ కాలనీ, చిల్లపేట, జీరుపేట, సుఖిభవ కాలనీ, చిల్లపేట, తగరపువలస, తదితర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు.

ఏసీ బస్సుల్లో తనిఖీలు

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: దూరప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ ఏసీ బస్సుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రయాణికులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని ఆర్టీసీ అధికారులు ఆదివారం సాయంత్రం ద్వారకా బస్టాండ్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు బస్సు ప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏసీ బస్సుల్లో ప్రయాణం పై ఆందోళన నెలకొంది. అనేక ప్రైవేటు బస్సులు నిలిచిపోవడంతో ఆర్టీసీకి డిమాండ్ పెరిగింది. ఆదివారం సాయంత్రం విశాఖ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఏపీఎస్ఆర్టీసీ బి. అప్పలనాయుడు విశాఖపట్నం నుండి బయలుదేరే ఏసీ బస్సులకు సరైన భద్రత పరిణామాలాలను తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా డ్రైవర్లు, కండక్టర్లకు బస్సులలో ఇటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్న విషయంపై అవగాహన కల్పించారు. ఏసీ బస్సుల్లో ఉన్న పరికరాలు, ఫైర్ ఎక్స్టింగ్ మిషన్ హామర్, ఎమర్జెన్సీ డోర్స్ తనిఖీలు చేసి ఏదైనా ఎమర్జెన్సీ వచ్చినప్పుడు వారికి సరైన అవగాహన కలిగించే లాగా అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్, మెకానిక్లు, డ్రైవర్లు పాల్గొన్నారు. ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారు తనికెల్లో ప్రైవేటు బస్సులు నిబంధనలు పాటించలేని వాటికి సీజ్ చేయడం జరిగింది. ప్రయాణికుల సౌకర్యార్థం హైదరాబాద్, విజయవాడ మొదలగు ప్రాంతాలకు ప్రయాణికుల రద్దీను బట్టి నాలుగు బస్సులు చొప్పున ఆదివారం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు వేశారు.

ట్రక్ డ్రైవర్ హత్య కేసులో నిందితులు అరెస్ట్

దొంగిలించిన సొత్తు స్వాధీనం

విశాలాంధ్ర - గాజువాక : గాజువాకలో ట్రక్ డ్రైవర్ హత్య కేసులో క్రైమ్ విభాగం పోలీసులు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి చోరీ సొత్తును స్వాధీనపరుచుకున్నారు. పోలీసుల కథనం మేరకు ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 15వ తేదీన గాజువాక పోలీస్ స్టేషన్లో ఒక అసహజ మరణం కేసు నమోదు చేయబడింది. ఫిర్యాదుదారుడు నజీబ్ హుస్సేన్ తన సోదరుడు మిరాజ్ హుస్సేన్ (35సం.లు), ట్రక్ డ్రైవర్, ఎస్.కె రోడ్ వేస్ సంస్థకు చెందినవాడు, బూకెల్ గ్రామం, ఛత్తీస్గఢ్ రాష్ట్రం నివాసి, తన ట్రక్‌లోనే మృతి చెందినట్లు తెలిపాడు. ఆ ట్రక్ నంబరు CG-06HA-7988, ఆటోనగర్ రోడ్, రామా ఎంటర్ప్రైజెస్ ఎదురు, గాజువాక, విశాఖపట్నం వద్ద నిలిపివుండగా మృతదేహం గుర్తించబడింది. ఈ ఘటన 11.10.2025 నుండి 14.10.2025 మధ్య కాలంలో జరిగివుండవచ్చు అని, 15.10.2025 ఉదయం 11:00 గంటలకు పోలీసులకు నివేదించబడింది. ఫిర్యాదుదారుడు ఇచ్చిన పిర్యాదు మేరకు గాజువాక పోలీస్ స్టేషన్ లో అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తు అధికారి ఎస్.ఐ. హరికృష్ణ సంఘటనా స్థలాన్ని సందర్శించి, సాక్షుల సమక్షంలో పంచనామా నిర్వహించి, రక్తపు మరకలు కలిగిన షర్టు, క్లాత్ పీస్, విరిగిపోయిన పిడి గల ఇనుప రాడ్ వంటి సాక్ష్యాలు స్వాధీనం చేసుకున్నారు. మృతదేహం కింగ్ జార్జ్ హాస్పిటల్ మార్చురీకి తరలించి, పోస్టుమార్టం నిర్వహించారు. దర్యాప్తులో భాగంగా మృతుని మొబైల్ ఫోన్ కాల్ వివరాలు పరిశీలించగా, ఆ మొబైల్ ఫోన్ సరైపాలి గ్రామం, మహాసముంద్ జిల్లా, ఛత్తీస్గఢ్ రాష్ట్రం ప్రాంతంలో ఉపయోగిస్తునట్లు క్రైమ్ విభాగం పోలీసులు గుర్తించారు. స్థానిక పోలీస్ సహాయంతో అనుమానితులు ఏ 1 ఇంద్రపాల్ అలియాస్ ఇంద్ర సింగ్ రాజ్పుత్ (27 సం.లు), లారీ డ్రైవర్ ఏ 2 రతీ నాయక్ (25 సం.), లారీ క్లీనర్/పెంటర్ పని చేసే వ్యక్తి, ఇద్దరూ సరైపాలి నివాసులని నిర్ధారణ జరిగింది. ఈనెల 25 న వీరిని సరైపాలి వద్ద అదుపులోకి తీసుకొని, విచారించిగా ఇద్దరు. నిందితులు ఇంద్రపాల్ రతీ నాయక్, మద్యం సేవించి లాభం కోసం ట్రక్ డ్రైవర్ మిరాజ్ను 13.10.2025 న హత్య చేసినట్లు అంగీకరించారని పోలీసులు తెలిపారు. అనంతరం చోరీ కాబడిన మృతుని యొక్క మొబైల్ ఫోన్ నిందితుడు ఏ 1 వద్ద నుండి తదుపరి దర్యాప్తు నిమిత్తం స్వాధీనం చేసుకున్నారు. తేదీ 11.10.2025 న ఒడిశా రాష్ట్రంలోని రాయగడ బ్రిడ్జ్ వద్ద మిరాజ్ను కలుసుకుని, అతని ట్రక్ కేరడా చెక్ పోస్ట్ వద్ద ఎక్కారు. 13.10.2025 న గాజువాక ఆటోనగరికి చేరిన తరువాత ముగ్గురూ మద్యం సేవించారు. అనంతరం మిరాజ్ హుస్సైన్ దగ్గర కొంత నగదు వున్నట్లు గుర్తించి, ఆనగదు, మొబైలు ఫోన్ ని దొంగలించలనే వుద్దేశ్యంతో, వాటిని దొంగలించే క్రమంలో మృతిని తలపై ఇనుప రాడ్తో బలంగా కొట్టగా, మిరాజ్ హుస్సైన్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆ తరువాత నిందితులు మృతిని దగ్గర వున్న 7,000 నగదు, ఒక రిస్టు వాచ్, మొబైల్ ఫోన్ తీసుకొని, ఆయుధాన్ని సమీపంలోని స్క్రాప్ యార్డ్లో దాచిపెట్టి, దువ్వాడ రైల్వే స్టేషన్ కి వెళ్ళి, ట్రైన్‌లో పరారైనట్టు పోలీసుల విచారణలో తేలింది. విచారణలో ఏ 1 ఇంద్రపాల్, 10.10.2025 న ఒడిశా రాష్ట్రం సబలపూర్లో మరో వృద్ధుడిని హత్య చేసి 5,000, మొబైల్ దోచుకున్నట్లు కూడా అంగీకరించినట్లు తెలిపారు. ఇద్దరు నిందితులకు సరైపాలి పోలీస్ స్టేషన్లో నేర చరిత్ర కలిగి ఉన్నట్లు గుర్తించారు. ఇద్దరు నిందితులను 25.10.2025 రాత్రి 9:00 గంటలకు గాజువాక పోలీసులు అరెస్ట్ చేసి, మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచి, రిమాండ్‌కు పంపారు. నిందితులు వద్ద నుంచి చోరీ సొత్తు, హత్యకి ఉపయోగించిన ఆయుధాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి విశాఖపట్నానికి తరలించే సమయంలో ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో స్థానిక పరిస్థితులు, పరిపాలనా ఇబ్బందులు ఎదురైన సందర్భంలో సీపీ శంకబ్రత బాగ్చీ ఈ కేసును ఒక సవాలుగా స్వీకరించి, రెండు రాష్ట్రాల పోలీస్ విభాగాల మధ్య సమన్వయం, మార్గదర్శకత్వం, మద్దతు అందించడం వలనే నిందితులను విజయవంతంగా విశాఖపట్నంకు రప్పించగలిగామని తెలిపారు. ఈ కేసు తదుపరి దర్యాప్తు నిమిత్తం కె.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సౌత్ క్రైమ్)కి అప్పగించారు.

"డా. మాదిన"కు రైతు నేస్తం పురస్కార ప్రదానం

భారత మాజీ ఉప రాష్ట్రపతి చేతుల మీదుగా బహుకరణ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: పశు సంవర్ధక శాఖలో 31 సంవత్సరాలుగా అందించిన అత్యున్నత సేవలకు గుర్తింపుగా డా. మాదిన ప్రసాదరావు కు 'రైతు నేస్తం" పురస్కారాన్ని భారత పూర్వ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రదానం చేశారు. హైదరాబాద్ స్వర్ణ భారతి ట్రస్ట్ లో రైతునేస్తం మరియు ముప్పవరపు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో వినూత్న సేవలు అందించే శాస్త్రవేత్తలు,విస్తరణ అధికారులు,ఆదర్శ రైతులకు ఇచ్చే అవార్డుల ప్రధానోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. విధినిర్వహణలో 22 సంవత్సరాలు పశు వైద్యునిగా శ్రీకాకుళం జిల్లాలో రూరల్ మండలాలలో మూగ జీవాలకు వైద్య సేవలు అందించారు. టెక్కలి డివిజన్ లో అనేక గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడంలో ముఖ్య భూమిక పోషించారు. ప్రజా ప్రతినిధుల సహకారంతో డా. మాదిన పనిచేసిన ప్రతీ పశు వైద్య కేంద్రానికి శాశ్వత భవనాలు సమకూర్చడంలో విశేష కృషి చేసి సఫలం అయ్యారు. డాక్టర్ గానే కాదు యాక్టర్ గా కూడా స్వీయ దర్శక నిర్మాణ సారథ్యంలో పాడి రైతులకు మరింతగా అవగాహన కలిగించేందుకు పలు లఘు చిత్రాలను రూపొందించి అధికారుల మన్ననలను పొంది, పలు శిక్షణా కార్యక్రమాలలో ఉపయుక్తమైన అంశాలను ప్రయోగాత్మకంగా వివరించేందుకు డా. మాదిన రూపొందించిన వీడియోలు ఉపయుక్తం అయ్యాయి. పశు సంవర్ధక శాఖలో ప్రతిష్టాత్మక డా.సి. కె.రావు బంగారు పతకాన్ని 2007లోనూ,కేంద్ర ప్రభుత్వ సంస్థ చే ఉత్తమ ప్రచార విస్తరణ అధికారిగా 2023లోనూ, జిల్లా స్థాయిలో 10 రిపబ్లిక్ మరియు స్వతంత్ర దినోత్సవ పురస్కారాలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు,ప్రజా ప్రతినిధులచే సన్మానాలు,సత్కారాలు పొందారు. డా. మాదిన ప్రసాదరావు కు అవార్డ్ వచ్చిన సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ డా.దామోదర్ నాయుడు, రాష్ట్ర ముఖ్య కార్య నిర్వహణ అధికారి డా. శ్రీనివాస్ రావు, అదనపు డైరెక్టర్ డా.ఎండ సింహాచలం, జేడీ డా. కరుణాకర్, డా.శంకరరావు ,ఉప సంచాలకులు డా. చంద్ర శేఖర్, జాయింట్ డైరెక్టర్స్ డా.రాజగోపాల్,డా.మన్మధరావు అభినందనలు తెలియజేశారు.

రెండేళ్ల చిన్నారికి పునర్జన్మనిచ్చిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులు

విశాలాంధ్ర - విశాఖపట్నం: విశాఖపట్నం మెడికవర్ ఉమన్ చైల్డ్ హాస్పిటల్‌లోని వైద్య బృందం, కేవలం రెండేళ్ల చిన్నారికి జీవన్మరణ సమస్య నుంచి విముక్తి కల్పించి, అరుదైన విజయాన్ని సాధించింది. పొరపాటున దాదాపు 20 ఐరన్ టాబ్లెట్లను మింగి ప్రాణాపాయ స్థితికి చేరుకున్న ఆ చిన్నారిని ఏడు వారాల పాటు అత్యంత క్లిష్టమైన చికిత్స అందించి, పూర్తి ఆరోగ్యంతో ఇంటికి పంపించారు. సంఘటన వివరాల్లోకి వెళితే రెండు సంవత్సరాల ఆ చిన్నారి ప్రమాదవశాత్తు ఇంట్లో ఉంచిన 20 ఐరన్ టాబ్లెట్లను మింగేసింది. విషయం గుర్తించిన తల్లిదండ్రులు వెంటనే చిన్నారిని మెడికవర్ హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగానికి తీసుకువచ్చారు. అప్పటికే చిన్నారి తీవ్ర అలసట, నీరసంతో ఉండి, శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది పడుతోంది. ఈ సమయం లో డాక్టర్ సాయి సునిల్ కిశోర్, కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్, ఆధ్వర్యంలోని వైద్య బృందం వెంటనే రంగంలోకి దిగింది. రక్త పరీక్షల్లో శరీరంలో ఐరన్ స్థాయిలు అత్యంత ప్రమాదకరంగా పెరగడం, తీవ్రమైన మెటబాలిక్ ఆసిడోసిస్ (జీవక్రియ సమస్యలు) ఉన్నట్లు గుర్తించారు. వెంటనే పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో చేర్చిన చిన్నారికి, శరీరంలోని అధిక ఐరన్‌ను సురక్షితంగా తొలగించడానికి ప్రత్యేకమైన 'కీలేషన్ థెరపీ' అందించారు. ఈ ఐరన్ పాయిజనింగ్ కారణంగా చిన్నారి కాలేయం కూడా దెబ్బతిన్నప్పటికీ, సకాలంలో చికిత్స అందించడంతో కోలుకోవడం ప్రారంభించింది. చికిత్స సమయంలో చిన్నారికి రెండు ఊపిరితిత్తుల్లోనూ గాలి లీక్ (బైలాటరల్ న్యూమోథోరాక్స్) ఏర్పడింది. దీనికి ఛెస్ట్ డ్రెన్స్, ఆక్సిజన్ సపోర్ట్, వెంటిలేటర్ ద్వారా చికిత్స అందించారు. ఊపిరితిత్తుల గాలి లీక్ సమస్య పునరావృతమవుతున్నందున, వైద్యులు "బ్లడ్ ప్యాచ్ ప్లూరోడెసిస్" అనే నూతన మరియు అడ్వాన్స్‌డ్ చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. చిన్నారికి తీవ్రమైన సెప్సిస్ (రక్తంలో ఇన్‌ఫెక్షన్) కూడా రావడంతో, ఐవిఐజి థెరపీ అధునాతన యాంటీబయాటిక్స్ వాడి ఇన్ఫెక్షన్‌ను నియంత్రించారు. ఏడు వారాల పాటు ఐసీయూలో వైద్యుల నిరంతర పర్యవేక్షణ మరియు చికిత్స తర్వాత, చిన్నారి ఊపిరితిత్తులు, కాలేయం, మరియు అన్ని శరీర అవయవాలు పూర్తిగా కోలుకున్నాయి. ప్రస్తుతం ఆ చిన్నారి పూర్తి ఆరోగ్యంతో, ఆనందంగా తల్లిదండ్రులతో కలిసి ఇంటికి తిరిగి వెళ్ళింది. ఈ సందర్భంగా డాక్టర్ సాయి సునిల్ కిశోర్ మాట్లాడుతూ, "క్లిష్ట సమయంలో సరైన నిర్ణయాలు, ప్రత్యేక 'కీలేషన్ థెరపీ', అధునాతన వెంటిలేటరీ సపోర్ట్, మరియు సమయోచిత 'బ్లడ్ ప్యాచ్ ప్లూరోడెసిస్' వంటి అత్యాధునిక చికిత్సల ద్వారా చిన్నారి ప్రాణాలను కాపాడగలిగాము. సమయానికి ఆసుపత్రికి తీసుకురావడం కూడా కీలక పాత్ర పోషించింది" అని తెలిపారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లు ప్రజల సొత్తు

వైసీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - వన్ టౌన్ : ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రజల సొత్తు అని, వాటిని పిపిపి పద్ధతిలో కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణను అడ్డుకుందామని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు కోటి సంతకాల సేకరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని కోరారు. వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గరికిన వెంకటేష్ ఆధ్వర్యంలో 34 వార్డులో ఆదివారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వాసుపల్లి హాజరై కరపత్రాలు అందజేసి ప్రజల నుండి సంతకాలు సేకరించారు. రాష్ట్ర స్థాయి గ్రామ స్థాయి వరకు 45 రోజులు పాటు కోటి సంతకాల సేకరణ విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడేందుకు ఈ ఉద్యమం జోరుగా కొనసాగుతుందన్నారు. ఈ సేకరణ లో నలుగు ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజలతోపాటు విద్యార్థులు అధిక సంఖ్యలో భాగస్వాముల అవ్వాలని కోరారు. విద్యార్థి విభాగం వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు గరికన వెంకటేష్ చేపట్టిన ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, వార్డు సీనియర్ నాయకులు లండ రమణ, లింగం శ్రీను, దూడ అప్పారావు, కారి దానియమ్మ, సిహెచ్. జ్యోతి, పిల్లి సత్తిబాబు, గాలి పార్వతి, కేబుల్ చిన్న, నర్సింగరావు, దుర్గారావు, యు. రాజేష్, దక్షిణ వైఎస్ఆర్సిపి శ్రేణులు, వార్డు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

బల్ల రాంబాబును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్

విశాలాంధ్ర - పెందుర్తి: గత కొంత కాలంగా వెన్నుపూస సంబంధిత సమస్యతో బాధపడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బల్ల రాంబాబును పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆదివారం పరామర్శించారు. వైసీపీ సీనియర్ నాయకులతో కలిసి గౌతమ్ నగర్ లో గల రాంబాబు స్వగృహానికి వెళ్ళి అతన్ని పలకరించారు. రాంబాబుతో మాట్లాడి ఆరోగ్యసమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని అదీప్ రాజ్, బల్ల రాంబాబుకు సూచించారు.